# నిరీక్షణ

కథానిక

## ఆ రోజుల్లో

కొసరాజు

ఆ ఊళ్ళోమీద జరిగే దాడుల ధాటికి తట్టుకోలేకనే 'రాము' నెమ్మదిగా పట్టణానికి చేరుకున్నాడు. అసలు అతడు పట్టణంవదలి పల్లెకుపోయి పట్టుమని నాలుగు వారాలయినా జరుగలేదు. కాని యేంచేస్తాడు? ఊళ్ళో మంచంమీద హాయిగా నిద్రపోయే ప్రాప్తిలేదు సరిగదా పొలాల్లోమాత్రం కంటినిండా కునుకు తీసుకోనిచ్చారా! అమ్మయ్యో! కారుహారన్ బంయ్ మన్నా, బ్రేకులు గర్రుమన్నా, ఎక్కడి వాళ్ళక్కడ త్రుళ్ళి పడి లేచి కంగారుతో చెట్టుకొకరు – పుట్టకొకరు పరుగులెత్తేవారు; ఒక క్షణమైనా స్థిమితంగా ఆలోచించేవారా? యే ఒకరైనా ఆ రోజుల్లో? అసలు అవకాశమేది!

కార్లు వచ్చీరావడంతోనే వూరంతా చుట్టిముట్టి ఇల్లిల్లు గాలించి ఊళ్లో నలుగుర్ని బయటికీడ్చేవారు. చిన్నా – పెద్దా తారతమ్యం; ఆడ – మగ విచక్షణా ఆ రోజుల్లో పాటించబడిందా! ఆ యం. యస్. పి. బంట్లుముందు! పాపం వాళ్ళను ఎందుకనాలి! ఆపాలకులజారీచేసిన హుకుములే అలాంటివి.

అంతటితో ఆగేవాళ్ళా! అబ్బే ఇల్లిల్లూగాలించి సర్వస్వము మట్టిలో కలిపివేసేవాళ్ళు. యే ముసలమ్మయినా యిదెక్కడి పాపం బాబూ! అని బ్రతిమాలుకుంటే కనికరించి పళ్ళూడగొట్టేవాళ్ళు. వయస్సులో వున్న అమ్మాయిలయితే క్యాంపుకు యీడ్చుకుపోయేవాళ్ళు. ఇక అక్కడ వాళ్ళ గతి యేమయ్యేదో ఆ దేవుడికే తెలియాలి.

అసలు ఆ దేవుడంటూ ఒకడున్నాడని అనుకునేందుకు ఆ రోజుల్లో నమ్మకం చిక్కిందా.

యేమో! ఆ దృశ్యాలు చూచిన కళ్ళాయిలు పైతం నిర్ఘాంతపోయారు ఆశ్చర్యపోయారు. ఇన్నిన్ని సామాన్యులు కూడా యిది సంభవమా! అని విస్తుపోయారు అసలు ఈ రోజువరకు కూడా నమ్మని వారు వున్నారనుకోండి.

అబేమిటంటారా! ఆడవాళ్ళను, మగవాళ్ళను భవస్త్రులను చేసి పట్టపగలు నడివీధిలో ప్రదర్శనం జరపడం. అంతేనా బాజాభజంత్రీలతో ఆదిగంబరులను ఊరేగించడం ఆగాంధీజీ విగ్రహం ముందుసాష్టాంగపడమనడం. అంతటితో పోయేవాళ్లా! కాదు. వట్టినేపోతే మంచి రిమార్కు తెచ్చుకోనే ఛాన్సుకాస్తా పోతుందిగా వాళ్లకు అందుకనియే ఒక్కరిద్దరినో యేరి ఒకటోరకమైన విప్లవ కారులని పేరు పెట్టి వూరి బయటకు యీడ్చుకుపోయి కాల్చి పారేసేవాళ్ళు.

ఆలాంటి రోజుల్లో సావకాశంగా ఆలోచించాలంటే సాధ్యపడే విషయమా! ఇక 'రాము' సంగతి అసలు చెప్పనే అవసరంలేదు. కాని పాపం అతనిపల్ల యే పాతుందీ?

అసలు అతను పుట్టిపెరిగిన పద్ధతే వేరు. బాల్యంలోనే తల్లి చనిపోతే సంతానం లేని తన పినతల్లి పెంచి పెద్దవాడిని చేసింది. అంజుబాటులో వుండే స్కూలుకు పంపి చదువూ – సంధ్యా చెప్పించింది. రాము క్రమంగా పరీక్షల్లో వుత్తీర్ణుడై విద్వాన్ డిగ్రీ సంపాదించాడు. ఆనాడు అందరూ యేమన్నారు అతన్ని చూచి? రాముకు తగిన చదువు సంధ్యలు అచ్చాయి, 'రాము' తండ్రి నాగయ్య ఒకనాడన్నాడు వీడికనోట్లో నాలుకేలేదు, సలుగురిలో పట్టుమని నాలుగు ముక్కలు చెప్పలేడు. ఇక వుద్యోగం యేమిచేస్తాడబ్బా!

ఆనాడు పినతల్లి జానికమ్మ యేమన్నది? అబ్బో మహాలాపు చెప్పావు కబుర్లు. యేవాడిక నోట్లో నాలుకే లేదంటావా? నాబాబు సలుగురిలో ఎప్పుడూ అవునని పించుకుంటాడు. ఉద్యోగమే చేసి బ్రతకాలనేబాధ వాడి కేమాత్రమూలేదు. ఏదోవున్నంతలో వాడు తనాబచ్చు సలుగురిని భోషించనూవచ్చు.

నాగయ్య వెంటనే అన్నాడు యీసడింపుగా "సరే చూస్తానుగా".

♦ ♦ ♦

ఎంతోకాలంపట్టలా. రాము ఉద్యోగంలో చేరడం, రచయితగా పేరు పడడం. వుద్యోగానికి స్వస్తిచెప్పి రాజకీయాలలో ప్రవేశించడం వెంట వెంటనే జరిగిపోయాయి.

ఆ 1948 ఏప్రిల్ నాటికి 'రాము సరిగా చేస్తున్న పనేమిటి? ప్రచురణాలయం నిర్వహణ. కాని కార్యాలయాలన్నీ మూతబడడంతో ప్రచురణాలయంకూడా బందయింది.

ఆ పట్టణంలో తన ముఖం నలుగురికీ బాగా పరిచయమయింది. ఆ పరిస్థితులలో అక్కడవుండటం మంచిదికాదనే పల్లెటూరు చేరాడు రాము. ఏదో నలుగురు పిల్లలను ప్రోగుచేసి బడి సాగించాలనే అతని సంకల్పం. కాని తీరా చూస్తే పల్లెటూరు రావడం 'పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ సామెతలా వుందని' తలపోశాడు రాము.

ఎన్నో విధాల ఆలోచించాడు; కాని యేమీ పాలుపోలా ఎవరికైనా సలహా అడగాలంటే అబ్బో అదీ యేమంత తెలిక కాదు.

'అలవైకుంఠపురంబులో–నగరిలో–ఆమూలసౌధంబులో అన్నట్టు. ఆ ఆర్డనెజరును కలుసుకోవడమంటే బ్రహ్మదిగి వచ్చాడన్నమాటే. అంచెలపై అంచెలుదాటాలి. ముందు తాలూకా ఆర్డనెజరు-తరువాత జిల్లా, ఆ తరువాత రాష్ట్రం అక్కడినుండి కబురు వచ్చేలోపల ఇక్కడ రాము పనికాస్తా గుటకాయిస్వాహా గాకుండా వుంటాడనుకోడానికి అవకాశమేది?

కిం కర్తవ్యం అనుకున్నాడు రాము. యేమైనా కాని అక్కడి నుండి బయటపడాలిసిందేనని నిర్ణయించుకున్నాడు.

ఏదోఅందినట్టుకు దబ్బుదస్కుమ మూచుకొని అంచెలమీద గుంటూరు చేరుకున్నాడు.

అక్కడమాత్రం యేమైనా తక్కువుగా వుందా? కాకపోతే తనను తెలిసిన వాళ్లుమాత్రం అట్టేలేరాప్రాంతంలో. ఎలాగైతేనేం రెండు దినాలు క్రిందామీదాపడి ఒక యింట్లో భాగం అద్దెతీసుకున్నాడు. సెమ్మదిగా సంసారం పెడదామని రాము సంకల్పం.

పాపం ఎన్నోదివాలుగా సరియైన నిద్రాహారాలు లేవేమో! తృప్తిగా భోంచేసి పెందలాడే పరుగున్నాడు. నిద్ర హాయిగా పట్టింది. రాత్రి పన్నెండు దాటింది. రాము నిద్రలో కలవరపడిలేచి కూర్చున్నాడు. గదిలో దీపం వెలుగుతూనే వుంది. బయట బూటుకాళ్ళ చప్పుడు వినపడుతూంది.

రాము కళ్లు నలుపుకుని చెవులు నిక్కరించి జాగ్రత్తగా ఆలకించాడు. సందేహంలేదు. అది బూట్లుధ్వనే. అందులోను యినుపనాడాలు వేసిన ఆ యం. యస్. పి. బూట్లుధ్వని. ఆ రోజుల్లో ఆధ్వనిని గుర్తించడం ఆబాలగోపాలానికి పరిపాటి అయింది. ఇక రాము విషయంలో చెప్పవలసిన పనేముంది. తనకొరకే పోలీసులు వచ్చారనీ బహుశా తలుపు తట్టుతారేమోననీ రాము ఎదురుచూచాడు. కాని అలా జరుగలా. ఆసాయంకాలమే స్థానిక ఆర్డనెజరుకుగాను వ్రాసిన జాబు అతని తలక్రింద వుంది. లైటు తగ్గించి నెమ్మదిగా ఆ జాబు బయటికి లాగి నోట్లో వేసుకుని నమలి అవతల వూసేశాడు రాము.

బయటినుండికబుర్లువినవస్తున్నాయి. దగ్గరలో నున్న పోలీసు క్యాంపు సంగతులు ఒకరు చెపుతూంటే మిగిలిన వాళ్ళు వ్యాఖ్యానిస్తున్నారు.

మేడపై గడియారం టంగ్‌మని ఒంటిగంట కొట్టింది. రాముకేమీ బోధపడిందికాదు. తనకోసమే పోలీసులు వచ్చివుంటే యింతసేపు జాగు ఎందుకు చేస్తారు? బహుశా తెల్లవారేవరకుండి అప్పుడు అరెస్టుచేసి తీసుకుపోతారేమో అనుకున్నాడు. ఆ ఆలోచనలోనే రాము మళ్ళీ నిద్రలో పడ్డాడు.

తెల్లవారి రాము లేచేసరికి బాగా ప్రొద్దెక్కింది. అతను సెమ్మదిగా తలుపు తీసి బయటికి చూచాడు. అక్కడ యెవ్వరూలేరు. అతను ఆలోచనలో పడ్డాడు. 'ఎహుశా నేను భ్రమపడి వుంటానా' అనుకున్నాడు. కాదు ఆ బూట్లు చప్పుడు, పోలీసు క్యాంపు కబుర్లు, తాను జాబునమిలి వుమ్మెయడం అన్నింటిని అతను జ్ఞప్తికి తెచ్చుకుని యిందులో ఏదో విశేషముంది. తెలుసుకోవాలి అనుకున్నాడు.

బెదురుతూ, బెదురుతూ దగ్గరలో నున్న హోటలుకు పోయి కాఫీ పుచ్చుకొని పత్రికలు వగైరా కొని తన గదికి బయలుదేరాడు. రోడ్డుమీద నిలబడి నలువైపులా పరికించి చూచాడు. తను వుంటూన్న ఇంటివైపు భాగంలో ఎవరో ఆఫీసరు వుంటూన్నట్టు తోచింది.

రాము గది లోపలికి పోకుండా తాఫీగా రోడ్డుమీద నిలబడి విచారించగా ఆ వైపు భాగంలో వుంటూన్నది పోలీసు ఉద్యోగి అనీ, ఆ ఇంటికి పోలీసులు రాత్రులు కాపలా వుంటూ వుంటారని తేలింది.

రాము ఆ రోజంతా మరో యింటికోసం ప్రయత్నం చేసాడు. అరండల్‌పేటలో ఒక పెద్ద యిల్లోవున్న ఒక భాగంలో ఉండటానికి నిర్ణయించుకొని ముందుగా బజారుకుపోయి వాల్మీకి రామాయణం, ఆంజనేయ దండకం పుస్తకాలుకొని కొత్తయింట్లో ప్రవేశించాడు.

రెండు దినాలు గడిచాయో లేదో ఒక రాత్రిపూట ఆ యింటినిండా జనం వచ్చి దిగారు. సామాన్లు లారీమీద వచ్చాయి. కొత్తగావచ్చిన వాళ్ళతో పరిచయం చేసుకోడమా లేదా అనే మీమాంసలో పడ్డాడు రాము. మరుసటి ఉదయం స్నానం వగైరా ముగించుకుని వాల్మీకి రామాయణ పారాయణానికి పూనుకునేవాడు.

రాత్రి బరుండబోయే ముందు ఆంజనేయదండకంబిగ్గరగా వల్లించడం, ఉదయం వాల్మీకిరామాయణ పఠనం; తప్పని సరిగా సాగిస్తూ వచ్చాడు.

కొత్తగా వచ్చినవారితో రాముకు పరిచయ మేర్పడింది. వారివల్ల తెలిసిందేమంటే అక్కడకు ఇరవై మైళ్ళకు వైగా దూరంలో నున్న ఒక ఒక స్టేషనుమీద కమ్యూనిస్టులు దాడిచేసి తుపాకులు వగైరా తీసుకుపోయారనీ, పోలీసులు, తుపాకుల బలంతో పెత్తనం చలాయించాలనుకున్న పాపానికార్లకు దానితో గుండె జేబూరై పల్లెలు వదలి కుటుంబాలతో సహా పట్టణాలకు పరుగెత్తుతున్నారనీ ఆ విధంగా వచ్చిన వారిలో యీ కుటుంబం ఒకటనీ తేలింది.

రాము తన స్వంత విషయం కూడా వారికి చెప్పుకున్నాడు. తనది హైదరాబాద్ అనీ, అక్కడవుండలేకనే తమవచ్చేశామనీ కుటుంబం తరువాత వస్తారనీ నమ్మకంగా తెలియజేశాడు.

ఎన్నోదినాలు గడుచలేదు. ఒక రాత్రిపూట అక్కడకు సమీపంలో నున్న చెరువు దగ్గర తుపాకులు ప్రేలాయి. ఇల్లూ వాడా అంతా లేచి కూర్చున్నారు. కాని ఎవరికీ ఏమీ అచూకీ తెలిసిందిగాదు.

రాము మాత్రం తనేమీ చలించనట్లుగా నటించాడు. కాని లోలోన అతను పడుతున్న ఆవేదనకు అంతు లేదు. ఆ పొరుగు పావుకారు బ్రహ్మయ్య వచ్చి రామును పలుకరించి ఏమండి మాస్టారూ యీ అర్ధరాత్రికాడ తుపాకులు 'పేలడమేమిటండీ! పీళ్ళు కమ్యూనిస్టులె వుండరు కదా! అని ప్రశ్నించాడు.

రాము వికృతంగా నవ్వి 'అబ్బే కమ్యూనిస్టులు పట్టణంలోకి ఎందుగ్గ వస్తారండీ! మీ మీచ్చకాని అన్నాడు.

కాని ఆ బ్రహ్మయ్య అంతటితో వూరాకున్నాడా! పదే పదే ప్రశ్నలు వేయడం మొదలెట్టేడు.

రాము చికాకుతో అన్నాడు 'అబ్బా పోనీయండి ఎవడెక్కడ కూలబడితే మన కెందుకు; యిదిగో ఈ దండకం ఒకసారి పఠించి పరుండండీ హాయిగా నిద్రపడుతుంది".అంటూ తన తలక్రిందనున్న ఆంజనేయ దండకంతీసి ఆ పాపు కారు బ్రహ్మయ్య చేతికదించాడు.

బ్రహ్మయ్య అదీపపు వెలుతురులో వున్నపుస్తకం మీదనున్న పేరు 'రామశాస్త్రి' అని చదివి "తమరు శాస్త్రి గారటండీ" అన్నాడు ఆశ్చర్యంతో.

రాము అవునని తలగిరేసాడు

ఆ రాత్రి అక్కడ ముగ్గురు కమ్యూనిస్టులను కాల్చి చంపారని తెల్లవారి తెలిసింది. పేర్లు తెలుసుకోవాలని రాము తహ తహలాడాడు. కాని ఎవరిద్వారా తెలుస్తుంది? ఎలా సాధ్య పడుతుంది?

ఉదయం పదిగంటల వేళప్పుడు బ్రహ్మయ్య పరుగెత్తుకొంటూ వచ్చి నమస్కారంచేసి చెప్పడం ప్రారంభించాడు.

"ఏమండో శాస్త్రిగారు రాత్రి నేనన్నమాటలు మీరు తేలికగా త్రోసిపారేసారు. కాని యేమిజరిగిందో విన్నారా! నేను యిప్పుడు పోలీసు స్టేషన్‌నుండి వస్తున్నాను" అంటూ రాము వంకచూచాడు.

"సరే! ఆదేమిటో సెలవీయండి" అన్నాడు రాము.

"అదాఅండీ! అది రాత్రిపదిమంది కమ్యూనిస్టులు ఇక్కడ దాడిచేయడానికి వచ్చారట! కాని పోలీసుల కదిముందుగా తెలిసి వాళ్ళను తరిమి పట్టుకోలేక తుపాకులు పేల్చారు. దానితో ముగ్గురు మారణం అయ్యారు" అన్నాడు బ్రహ్మయ్య.

రాము గొంతులో తడి ఆరిపోయింది. అతను గొంతు సవరించుకుంటూ "సరే కానండి – మరి వాళ్ళు యేప్రాంతం వాళ్లో మీకు తెలిసిందా" అన్నాడు ఎంతో ప్రయత్నంమీద.

బ్రహ్మయ్య నవ్వుతూ చెప్పాడు. "అందులో" యిద్దరు కృష్ణాజిల్లావాళ్ళు మూడోవాడి జాడ తెలియదు.

ఒకడు జాటకాలవి వ్రాస్తాడే ఆ రాము అనేవాడు. వాడికి గుండెల్లోంచి 6 గుళ్ళు దూసుకుపోయాయి. రెండోవాడు" అంటూ బ్రహ్మయ్య యేమేమో చెప్పాడు.

కాని రాముకు అవేమీ వినిపించలేదు. అతనిముఖం వెలవెలపోయింది. అప్రయత్నంగా గుండెలు తడుముకున్నాడు. గొంతు సవరించుకున్నాడు.

బ్రహ్మయ్య సానుభూతిగా అడిగాడు "యేమండీ శాస్త్రి గారూ ఆరోగ్యం బాగాలేదా" అని.

రాముకు స్పృహ వచ్చినట్టయింది. రెండు చేళ్ళనిండా నళ్యంతీసి ముక్కుల నిండాపట్టించి పొడుంసీసా బ్రహ్మయ్యకు అందించాడు.

బ్రహ్మయ్య మొహమోటపడుతూ సీసా అందుకుని నళ్యం గట్టిగా పీల్చి వుపిరి – తెపిరి అయ్యాడు.

"నేను స్నానానికి పోతానండీ" అంటూ రాము లేచాడు. బ్రహ్మయ్య పోగానే తనలో తాను ప్రశ్నించుకున్నాడు. 'నన్ను చంపేశారా! గుండెల్లోంచి 6 గుళ్ళు దూసుకుపోయాయా? ఎంత చారుణం అనుకుంటూ తనలో తాను నవ్వుకున్నాడు.

రోహిణీవారి "ప్రతిజ్ఞ"లో సారంగపాణి,

## విపంచికా

(సద్భావ)

ప్రపంచ జనతా విపంచికా!
పాడవే – పాడవే మధురీతికా
మూగవడి నీ తీగలన్నిము
మూలపడి పోకముందుపే
పాడుపడి నీ మధురస్వరములు
జీరపడి పోకముందుపే,
తమిస్ర తరంగతతుల జయించి
పసిడి మిసిమిన పుడమికొనసగిన,
అమరవర్యుల అమూల్య జీవన,
మధురస్రవంతుల సుమధురరీతిక
ఒకించుకా! ఓవిపంచికా!
సర్వజన సుఖశాంతి కోరి,
సర్వశక్తులతో సతతము పోరిన,
సమర శూరుల విమల భావనా,
అమలతరంగపు అనంత గీతిక,
ఒకించుకా! ఓవిపంచికా!
అలలుగా నీ గానవాహిని
జలజలా సెలయేళ్ళపారి
పుణ్యపురుషుల జన్మభూముల
పావనమ్మొనరించు నటుల
ఒకించుకా! ఓవి పంచికా!

ఇండియాను తమ అంగడిగా తయారుచేసుకునే ప్రయత్నమే

# స్టీవెన్సన్ భారతదేశ సంచార రహస్యం

ఒక పరిహీను రోజుల క్రితం, నలదూ అదవులలోకి ఒక అమెరికన్ విమానదళం వచ్చి, దిగింది. విమానంలో నుండి ఒక బట్టతల పెద్దమనిషి దిగి, తాను, బందిపోటులను అణచేటందుకై అమెరికా నుండి దిగి వచ్చానని ప్రకటించాడు. ఈ మానవులవేట, చిత్రవధ జనరల్ టెండ్లర్‌కు సాధారణ నిత్యకృత్యాలలో ఒకటి. ఇందులో ఆశ్చర్యపేమున్నది! కాని తాను "బందిపోటులను చంపేందుకు" అవతరించానని ప్రకటించు కుంటున్నది ఎవరు? ఆయనే, మిస్టర్ స్టీవెన్సన్! తానొక ప్రజాస్వామికవాదినని అంటే అమెరికన్ పద్ధతుల ప్రజాస్వామికవాది! పీడనకు వ్యతిరేకినని ఇదివరకూ, ఇప్పుడూ చెప్పుకుంటూన్న ప్రబుద్ధ అమెరికన్ మహాశయుడు, ఈస్టీవెన్సన్!

### ఎవరీ మహాశయుడు?

వేడికలవెక్కి నాలుగు గోడలమధ్య తానిదివరకు తయారు చేసుకున్న ఉపన్యాసాన్ని ఆనర్గళంగా వైకి ఆనగల ప్రముఖ ఉపన్యాసకుడు. వాల్‌స్ట్రీట్ ఉద్ధరణకొరకై తాను చేసే ప్రయత్నాలను చక్కగా కప్పిపుచ్చి మంచి సొగసైన శబ్దాల చాటున దాచిపెట్టి గొప్పగా ఉపన్యసించగల దిట్ట! గొప్ప బ్యాంకర్; బ్యాంకుల్లోవాటాలు గల వాటాదారు; బ్యాంకు వాటాదారులలో అనేకమంది ఈయన కుటుంబీకులే! అమెరికన్ గుత్త వ్యాపారస్థులతో రాజకీయ ఆర్థిక సంబంధాబంధ వ్యాలుగల రాజకీయబంధువు! అమెరికన్ యుద్ధవిభాగాలను శాంతిమాటలతో, పదాలతో రంగుపూసి, ప్రదర్శించడంలో ఎంతో నిపుణతను సంపాదించగలిగాడు. విసన్‌హోవర్ యుద్ధవిభాగాలను నిరసిస్తూ వాల్‌స్ట్రీట్ విధానాన్ని మరొక రంగుల పూతలతో అతి చక్కగా ప్రచారంచేశాడు. 1950 లో అమెరికన్ లీడర్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని బలపరచాడు; సమర్థించాడు: "అమెరికన్ సామ్రాజ్యవాదం నాలుగు కాలాల పాటు మనగలగాలీ అని మనం కోరుకుంటున్నట్టయితే, దాని "మనుగడ" కోసం తమప్రాణాలను సహితం సమర్పించగల మనుష్యులు మనలోనుంచి బయలుదేరాలి." ఇదేవిధంగా శాంతిని గురించి ప్రసంగిస్తూ కొరియాలో అమెరికా చేసుకున్న జోక్యం ఎంతో ఆలోచనతో కూడుకున్నదనీ, అట్టి సమయోచితచర్యకు తాను సంతసిస్తున్నాననీ అంటూ, "ఇది అమెరికన్ ఆయుధధారణ కొక మహత్తరశక్తినిస్తుంది; పశ్చిమ యూరపులో మన రక్షణను, అవసరాలను పదిలపరుస్తుంది."

### రెండు నాలుకల విషనాగు

అలాగనే వ్రాసింది, ఇతనినిగురించి ఒక అమెరికన్ వారపత్రిక: "స్టీవెన్‌సన్ వెనక ఒకమాట, ముందు మరొక మాట చెబుతూ, తన మాటలను తేనెపూసిన కత్తులజలె చేయగల రెండు నాలుకల మనిషి;" స్టీవెన్సన్ అమెరికన్ ప్రెసిడెంటు ఎన్నికలలో అభ్యర్థిగా పోటీచేయకముందు, ఇలెనోయి రాష్ట్రగవర్నరుగా వెలగబెట్టాడు. ఆయన పరిపాలనక్రింద, నీగ్రోలపై శ్వేతజాతులవారు అమానుష హింసాకాండను జరిపారు. "పౌరహక్కుల సూత్రాలను" తూ. చా. తప్పకుండా పట్టుదలతో తాను అమలులో పెట్టగలననే హామీపై, ఈ పదవికి ఈయన ఎన్నుకోబడ్డాడు. తరువాత నీగ్రోలపై అత్యంత దారుణ హింసాకాండను ప్రయోగించడానికై ఫాసిస్టుశక్తులకు అవకాశం కల్పించాడు. నీగ్రోలు తమ ఇంటికి చేరువగావున్న పొరుగువారలకు తమ బిడ్డలను చదువునిమిత్తం పంపించిన నేరానికి, వైరోలో తెల్లవాళ్ళు, నీగ్రోల యిళ్ళకు అగ్గిమంటల కారచేశారు. ఈ ఖాండవదహనానికి అగ్నిహోత్రుడు స్టీవెన్సన్! నీగ్రో ఇళ్ళను బూడిదపాలుచేసి, వారిని పట్టణంనుండి తరిమివేశారు. ఇతంటి దారుణ హింసవీధులలో చెలరేగుతుంటే, పట్టపగలు నీగ్రోలపై దౌర్జన్యం ప్రదర్శింపబడుతుంటే, స్టీవెన్సన్ అధికారంలోవున్న పోలీసులు వీధులలోనికి రాలేదు! ఇది న్యాయ విరుద్ధమనలేదు! నాలుగు రోజులు బీభత్సకాండ జరిపిన, తెల్లవారిని పోలీసులు ఏమీ అనలేదు! నీగ్రోలను కుక్కలను తరిమినట్లు తరుముతుంటే చూస్తూ సంతోషిస్తూ ఊరుకున్నారు!

### మనుష్యులను వేటాడే విధానం

ట్రేడ్‌యూనియన్ ఉద్యమాన్ని అణచివేయడంలో అమెరికన్ ప్రభుత్వం తమ సామ్రాజ్యవాద విధానాన్ని, ఆర్థిక పెత్తనాన్ని అనేక రూపాలలోవివిధ దేశాలలో నిర్విరామంగా కొనసాగించుకునేందుకై అమెరికన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అట్టి ప్రయత్నాలు నిర్విఘ్నంగా నిర్వహించేందుకై గత అమెరికన్ అధ్యక్ష పోటీలలో ఓడిపోయిన మిస్టర్ స్టీవెన్‌సన్, భారత దేశ సంచారయాత్రను ప్రస్తుతం కొనసాగిస్తున్నాడు. మన దేశంలో తన సంచారాన్ని కొనసాగిస్తున్న స్టీవెన్‌సన్ ఎవరో అతని విధానమెట్టిదో ఈ వ్యాసం తెలియచేస్తున్నది.

ఎన్నో అకృత్యాలను చేసింది. ప్రత్యేకంగా, టాఫ్ట్ – హార్ట్లీ అనే ఫాసిస్టు చట్టాన్ని ప్రవేశపెట్టింది. కార్మిక క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించేందుకు తనకు కొంత వ్యవధి కావలెనని చెప్పిన స్టీవెన్‌సన్ టాఫ్ట్ – హార్ట్లీ చట్టాన్ని "దీనిలోని కొన్ని సూత్రాలు కార్మిక సంబంధాలను చక్కబరచేటందుకుపయోగిస్తాయని నానమ్మక"మని స్తుతించాడు.

"కమ్యూనిజ నిర్మూలనమనే" పేరుతో అమెరికాలో సాగుతున్న మానవ వేటలను ప్రతీ ప్రజాస్వామిక దేశమూనిరసిస్తూనేవుంది. కాని స్టీవెన్‌సన్ ఏమంటున్నాడో గమనించండి.

"కమ్యూనిస్టు ప్రమాదం, ముప్పు, లేకుండా నిరోధించేటందుకు మనప్రజాస్వామిక నాయకత్వం తగు కట్టుదిట్టాలను కావించి, దేశ ఆంతరంగిక వ్యవహారాలను భద్రం చేస్తున్నది. కమ్యూనిస్టు నాయకులు కమ్యూనిస్టులుఎక్కడ వుండాలో అక్కడ మన న్యాయదట్టం వుంచుతున్నది. కమ్యూనిస్టులకు చెరసాలలే తగిన స్థలాలు." ఎన్నికలకు ముందు అభ్యుదయ కామాకులైన ప్రతీ వానిపై స్టీవెన్‌సన్ కత్తిగట్టి ప్రచారం చేశాడు

తమ సామ్రాజ్యవాద విధానాన్ని, ఆర్థిక పెత్తనాన్ని అనేక రూపాలలోవివిధ దేశాలలో నిర్విరామంగా కొనసాగించుకునేందుకై అమెరికన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అట్టి ప్రయత్నాలు నిర్విఘ్నంగా నిర్వహించేందుకై గత అమెరికన్ అధ్యక్ష పోటీలలో ఓడిపోయిన మిస్టర్ స్టీవెన్‌సన్, భారత దేశ సంచారయాత్రను ప్రస్తుతం కొనసాగిస్తున్నాడు. మన దేశంలో తన సంచారాన్ని కొనసాగిస్తున్న స్టీవెన్‌సన్ ఎవరో అతని విధానమెట్టిదో ఈ వ్యాసం తెలియచేస్తున్నది.

ఎన్నో అకృత్యాలను చేసింది. ప్రత్యేకంగా, టాఫ్ట్ – హార్ట్లీ అనే ఫాసిస్టు చట్టాన్ని ప్రవేశపెట్టింది. కార్మిక క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించేందుకు తనకు కొంత వ్యవధి కావలెనని చెప్పిన స్టీవెన్‌సన్ టాఫ్ట్ – హార్ట్లీ చట్టాన్ని "దీనిలోని కొన్ని సూత్రాలు కార్మిక సంబంధాలను చక్కబరచేటందుకుపయోగిస్తాయని నానమ్మక"మని స్తుతించాడు.

"కమ్యూనిజ నిర్మూలనమనే" పేరుతో అమెరికాలో సాగుతున్న మానవ వేటలను ప్రతీ ప్రజాస్వామిక దేశమూనిరసిస్తూనేవుంది. కాని స్టీవెన్‌సన్ ఏమంటున్నాడో గమనించండి.

"కమ్యూనిస్టు ప్రమాదం, ముప్పు, లేకుండా నిరోధించేటందుకు మనప్రజాస్వామిక నాయకత్వం తగు కట్టుదిట్టాలను కావించి, దేశ ఆంతరంగిక వ్యవహారాలను భద్రం చేస్తున్నది. కమ్యూనిస్టు నాయకులు కమ్యూనిస్టులుఎక్కడ వుండాలో అక్కడ మన న్యాయదట్టం వుంచుతున్నది. కమ్యూనిస్టులకు చెరసాలలే తగిన స్థలాలు." ఎన్నికలకు ముందు అభ్యుదయ కామాకులైన ప్రతీ వానిపై స్టీవెన్‌సన్ కత్తిగట్టి ప్రచారం చేశాడు

### స్టీవెన్సన్ భారతదేశ సంచార రహస్యం

అమెరికన్ ద్వివిధ వైదేశిక విధానం అంటే, వాల్‌స్ట్రీట్ పెత్తందారుల సామ్రాజ్యవాద విజృంభణ, అనేక రీకులలో, రూపాలలో, మారువేషాలలో, వివిధదేశాలలో కొనసాగింపబడుతున్నది. వియత్నాం మొదలగు దేశాలలో ప్రత్యక్ష ఆయుధపోరాటం, సైనిక జోక్యాన్ని అమెరికన్‌లు కలగజేసుకోవాలని డల్లెస్ చెబుతున్నాడు. అట్టి అమెరికన్ దురాక్రమణకు స్టీవెన్‌సన్ రహస్యం!

ముందే తగిన వాతావరణాన్ని సమకూరుస్తున్నాడు. లాస్యలో ప్రజా విముక్తిదళాలు పైతన్యవంతం కాగా, స్టీవెన్‌సన్ దానిని "మరొక దేశాన్ని దురాక్రమణ చేయడమని" కలకత్తాలో ఏప్రిల్ 28న ప్రసంగిస్తూ ఖండించాడు. భారతదేశానికి పయనమై, ఢిల్లీలోనికి అడుగుపెట్టగానే తన జీవితకాలమంతా భారతదేశ సంచారానికి వినియోగించాలనే కుతూహలంగా వున్నదనీ, తాడ్ యూలీ సౌందర్యం తన్నుముగ్ధుణ్ణి చేసిందనీ పైకి ప్రకటిస్తూ, తన సంచార రహస్యాన్ని కప్పిపుచ్చ ప్రయత్నించాడు. కాని స్టీవెన్‌సన్ భారతదేశ యాత్రలో నిగూఢమేదోవున్నదని సాధారణులకు కూడా తెలుసును. వాషింగ్‌టన్‌నుండి వచ్చే వార్తలనుబట్టి అతని సంచార యాత్ర అనేక ప్రయోజనాలకోసం ఉద్దేశింపబడిందని తెలియగలదు. "ప్రాదేశిక సమపాయాలు" అనే పేరుతో భారతదేశాన్ని అమెరికాకు ముడి పదార్థాలను సరఫరాచేసే ఒక మార్కెట్టుగా తయారుచేసుకునే దురుద్దేశంతో స్టీవెన్‌సన్ మన దేశంలో సంచారం కావిస్తున్నాడు. అమెరికన్ పరిపాలన నీరులను విరివిగా ప్రచారం కొనసాగించేందుకు, అధికారులను సుముఖులను చేసుకొందుకు అనేక ప్రయత్నాలను చేస్తున్నాడు. ఇండో-చైనా సంబంధాలను సడలించుకుని,అమెరికా-ఇండియా సంబంధాలను బలపరచుకునేందుకే అతని ఈ సంచార కార్యక్రమం. స్టీవెన్‌సన్‌ను ఈ ప్రయత్నాలన్నిటినీ జయప్రదంగా నిర్వహించవలసినదిగా డల్లెస్ ఆశీర్వదిస్తున్నాడు. అదే అతని రాకలోని రహస్యం!

★ త్రిపుర లేఖ

## త్రిపురలో ప్రజాకంటకులతో అడ్వయిజరీబోర్డు నియామకం

మే మొదటి తేదీ, త్రిపుర కిసాన్ సభ రైతులకు వ్యాపకసాయిక, అప్పుల నీరువలసినదని, ప్రభుత్వం నియమించిన అడ్వైజరీబోర్డుపై ఆందోళనసలుపవలసినదిగా, రైతులను కోరుతూ ఒక పిలుపును యిచ్చింది. రైతుసమావేశం, ఊరేగింపు జరుగకుండా ఛీఫ్‌కమీషనర్ నంజప్ప అగర్తాలాలో 144 వ సెక్షన్ జారీచేశాడు. అడ్వైజరీబోర్డు మెంబర్లు, ప్రదర్శకుల ఒత్తిడిని తప్పించుకునే ఉద్దేశంతో, తాము వ్యక్తిగతంగా వచ్చి వారి ప్రతినిధులను కలవనుకొనగలమనీ, విషయాలన్నిటినీ తెలియచెప్పగలమనీ వాగ్దానం చేశారు; కాని ఆ వాగ్దానం చెల్లించుకోలేకపోయారు. పైగా, కిసాన్ సభా, కమ్యూనిస్టుపార్టీ నాయకులలో ఆరుగురిని అరెస్టుచేయించారు; వారిలో శ్రీ నృపన్ చక్రవర్తి ఒకరు. రైతులు, ఈ అరెస్టులపట్ల తమ నిరసనను తెలుపుతూ ప్రదర్శనను జరిపారు; అడ్వైజరీ బోర్డు సభ్యులు, నంజప్ప ఈ ప్రదర్శకులపై లారీచార్జీ చేయించారు.

### ఎన్నికలు జరపడానికి భయం

విశాల్‌ఘర్‌లో 10 వేల మంది రైతులు, అడ్వైజరీబోర్డు సభ్యులను ప్రదర్శనగా వెళ్ళి కలుసుకుని తమ న్యాయమైన కోరికలకు ఏమి జవాబు చెపుతారని ప్రశ్నించారు.

ప్రజల అభిమతాలకు విరుద్ధంగా, ప్రభుత్వం అడ్వైజరీ బోర్డును నియమించింది. గత సాధారణ ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థికి నూటికి 25 ఓట్లు, అతనితో పోటీ చేసిన అభ్యర్థికి 75% ఓట్లు వచ్చాయి పార్లమెంటుకుగల 3 సీట్లును, యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంటు పొందగలిగింది. ఇండియాలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గొంతుక అయిన స్టేట్సుమన్ పత్రిక, , బాధ్యతాయుత ప్రభుత్వం త్రిపురలో నెలకొల్పడమంటే, కమ్యూనిస్టుల కొక అవకాశాన